


# పగిలిన కళ్ళజోడు

— చక్రవర్తి రంగస్వామి

ఏమాట్రుపన్న కృష్ణారావును వరకాయింది మామ్మత్త లక్ష్మీకాంతమ్మగారు అతను ఇంట్లో అడుగు పెట్టగానే "మున్నేనా నాయనా, ఎవరా అ వచ్చేది—అని చూస్తున్నాను ఈమధ్య దూరపు చూపు బొగాతగ్గి పోయినట్లుంది" అన్నది అంతోతగా

"కంటి డాక్టరుచేత కళ్ళు పరీక్ష చేయించి మంచి కళ్ళజోడు తెప్పిస్తాను—, విడవకుండా పెట్టుకోవాలి మరి" అన్నాడు కృష్ణారావు.

"కొన్ని తరువాత పెట్టుకోక తప్పుతుంది !" అన్నది—అనే కళ్ళజోడు ఉపయోగించటం యిష్టం లేకపోయినా, తప్పనిసరై నవ్వుతూ విచారంగా

పూర్వకాలపు అమాయకత్వం, శుచి శుభ్రతలూ, ఆచార వ్యవహారాలూ, మాట తీరూ, అపేక్ష లక్ష్మీకాంతమ్మగారిలో మూర్తీభవించినట్లు కనబడతాయి

దారం గుచ్చటానికి, మనమ్ము ద్వొచ్చినప్పుడు పుస్తకం చూసి "రామా, కృష్ణా" అనుకోదానికి కళ్ళజోడు లేనిది యిక సాగదని ఆమె ఒక నిర్ణయానికి వచ్చింది

కాని డాక్టరుచేత కళ్ళు పరీక్ష చేయించుకోవాలంటే ఆమెకు అదోలా కష్టం అనిపించింది.

డబ్బు యివ్వటం, కళ్ళజోడు తెచ్చుకోవటం అనే పనికి డాక్టరు దగ్గరకే వెళ్ళటం పెద్ద ఆర్భాటంగా తోచింది ఆమెకు.

డాక్టరు సలహాతో తీసుకొనే కళ్ళజోడు ప్రాముఖ్యత, సోపం, ఆమెకు తెలియదు

ఆమెకు తన చిన్నతనంలో పుట్టింట్లో ఉండే ఒకేఒక చత్వారపు కళ్ళజోడు అప్పారి అశేష ప్రజల చత్వారానికి ఉపయోగపడటం మెరపులా

వలసిన గురిని తప్పిందివేసింది

పెద్దకోట తూర్పున్నాం కొడుకు ఆఫీసుకు వెళ్ళాడు. మనుమరాలు అలగ్ఘ తన బడికి పోయింది, కోడలు లోపల ఏదో పని చూసుకుంటోంది

లక్ష్మీకాంతమ్మగారు వీధి లోపల బయట గుమ్మంలో నిల్చొని చూస్తూ తన దృష్టి పరీక్షించుకుంటోంది

ఇంతలో ఒక కళ్ళజోడు బొమ్మ వేసివున్న ట్రంకుపెట్టెను చేత పట్టుకొని యింటి ముందుని ఒక పెద్ద మనిషి పోతున్నాడు ఆ పెద్దమనిషి పెద్ద కళ్ళజోడు పెట్టుకొని కోటు వేసుకొని ఉన్నాడు ఆమె పరధ్యానంగా చూడటం గ్రహించిన అతను "మంచి కళ్ళజోళ్ళు ఉన్నాయ్ తీసుకుంటారా, అమ్మా!" అన్నంతలో గొంతుసవరించాడు.




తయారు చేయువారు :
ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్
విజయవాడ.
Distributors for Andhra :
అక్మి ట్రేడ్ ఏజన్సీస్
విజయవాడ-1

## పగిలిన కళ్లజోడు

"ఆహా ! ఉన్నాయండీ !" అని వసారాలోకి వచ్చి కూర్చొని పెట్టె తెరిచి ఒక అర్ధ చంద్రాకారంలో ఉన్న కాళీ ఫ్రేమును యిచ్చాడు. ఆ ఫ్రేమును అతను చెప్పిన విధంగా పెట్టుకొని అతను యిస్తున్న కళ్లద్దాలను మారుస్తూ, చివరకు తనకు సరిగా ఉన్నట్లు తోచిన జోడును ఆమె ఎన్నుకొన్నది. అతను చెప్పిన వెల యివ్వటం, సెలవు తీసుకొని అతను వెళ్లటం జరిగాయి.

సాయంత్రం ఉష బడినుంచి వస్తూనే "నానమ్మా, కళ్లజోడుకొనుక్కున్నావా ? అహ ! ఎంత బాగున్నావూ !" అనిసంతోషాన్ని వెలిబుచ్చింది.

కృష్ణారావు ఆఫీసునుంచి వస్తూనే చూచి మనస్సులో బాధపడ్డాడు—"కంటి డాక్టరుచేత పరీక్ష చేయించి సరైన జోడు తేవాలనుకుంటే, అలా చెయ్యనివ్వకుండా ఏదో ఒక జోడు కొనుక్కున్నదే" అని అతని విచారం.

"కళ్లజోడు ఆ గుడ్డివాడి దగ్గరే కొనుక్కున్నావా అమ్మా ?" అని అడిగాడు.

"గుడ్డివా డెవరూ ? నిక్షేపంలాంటి కళ్లజోడు వ్యాపారి దగ్గర కొంటేనూ?" అనిఅన్నది.

"వాడే ! ఆ నిక్షేపంలాంటి కళ్లజోడు వ్యాపారి.—నల్లకళ్లజోడు పెట్టుకుని, ట్రంకుపెట్టె పట్టుకుని యింటింటికీ తిరుగు తుంటాడే, వాడేకదూ ? వాడి దగ్గరేనా నువ్వు కొన్నది ?" అని రెట్టించి అడిగాడు.

"వాడేనేమో ! నాకేం తెలుసూ వాడు గుడ్డివాడనీ ? కళ్లు పరీక్షచేసి ఏమిటో ట్రూకొన్నట, ఎంతో మంచివని జర్మనీ అద్దాలు యిచ్చి వెళ్లాడు. ఎంతో మర్యాద తెలిసిన మనిషిలా కనబడ్డాడు" అన్నది.

"వాడికో కన్ను లేదు. అందుకనే నల్ల కళ్లద్దాల జోడు తగిలించుకున్నాడు. ప్రాణం పోయినా వాడానల్ల కళ్లద్దాల జోడుతీయడు. మొదటఆ జోడు కోసం వెళ్లే, ఆ వ్యాపారంలోకి దిగాడుఅన్నాడు.

"పోనీ, ఎలాగో బతుకుతున్నాడు, కన్ను లేక పోయినా, పాపం" అన్నది వాడిమీద ఎంతో దయ పొర్లిపోతున్నట్లు.

* * *

ఉష అప్పుడప్పుడూ ఎవ్వరూ చూడకుండా నాయనమ్మ కళ్లజోడు పెట్టుకొనేది రహస్యంగా. తనకు కూడ ఒక మంచి కళ్లజోడు ఉంటే ఎంత బాగుంటుందో అనుకుంది.

లక్ష్మీకాంతమ్మ గారికి ఆ కళ్లజోడు ఎంత వరకు పనికొచ్చిందో చెప్పటం కష్టం. పుస్తకం చదివేటప్పుడు కళ్లజోడును నుదుటిమీదికి నెట్టి చదువుకునేది. చదువు పూర్తి అయ్యాక మళ్లీ యథాస్థానంలోకి సర్దుకునేది.

సూదిలో దారం గుచ్చేటప్పుడూ, బియ్యంతో రాళ్లు ఏరేటప్పుడు కూడా కళ్లజోడు స్థానం ముఖంమీదే కాని, కళ్లమీద కాదు.

"అన్నంలో రాయి వచ్చింది" లాంటి—ఆ కళ్లజోడుకు వ్యతిరేకంగా ఉండే మాటలు ఎవరు మాట్లాడినా ఆమె సహించదని అందరికీ తెలిసిపోయింది ఆ యింట్లో.

ఒకరోజు పెట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్న ఉష చేతుల్లోంచి కళ్లజోడును లక్ష్మీకాంతమ్మ నెమ్మదిగా లాక్కోటంతో కాశీ భాగవతంమీది పీటమీదా, అరుగుమీదా, చివరకు గచ్చుమీదా—పడినా—అది పగలలేదు.

లక్ష్మీకాంతమ్మగారు విప్పారిన ముఖంతో కళ్లజోడును చూస్తూ "ఈ జీవుడు మొండి ఘటం" అని సంతోషాన్ని ప్రకటించింది.

ఆ జోడు పగలనందుకు మనుమరాలిని ముద్దు పెట్టుకునితాయం కూడా పెట్టి బడి కిపంపించింది.

మర్రోజు బడికి పోతూ ఉష తన పుస్తకాలతోపాటు నాయనమ్మ కళ్లజోడును కూడ సంచిలోకి సర్ది ఎవరికీ తెలియకుండా బడికి తీసుకు పోయింది.

తన తరగతి పిల్ల లందరినీ పేరు పేరునా పిలిచి అందరికీ చూపించింది సంతోషంగా.

అందరూ ఒక్కొక్కసారి పెట్టుకొని నెమ్మదిగా చూసి, "పెట్టుకోడానికి బాగానే ఉంటుంది కానీ, చూడటానికిబాగుండదు" అని తీర్మానించారు.

ఆ తీర్మానం ఉష మనస్సుకు ఎంతో చిన్నతనమనిపించింది. ఆ కళ్లజోడుమీద యిదివరకున్న గౌరవం పోయింది ఉషకు.

స్కూలు వదలగానే యింటికి పరుగెత్తుకుంటూ వెళ్లి "ఇదిగో నానమ్మా, నీ కళ్లజోడు. పెట్టుకోడానికి మంచిదే కాని, చూడటానికి బాగుండదు" అని ముఖం చిట్లించి "పొద్దుట్నుంచీ కళ్లజోడు లేకపోతే పిచ్చిపట్టినట్లుందే" అంటున్న నాయనమ్మ చాపిన చేతుల్లోకి విసిరి వేసింది.గురితప్పికళ్లజోడుక్రిందపడి—పగిలిపోయింది.

పగిలిన కళ్లజోడును చూచి ఉష ఏడుపు సాగించింది—తనే పగలగొట్టిం దంటారని.

లక్ష్మీకాంతమ్మ గారికి యిక విచారాన్ని ప్రకటించటానికి వీలులేకపోయింది. ఎందువల్లనంటే, ఉషను సముదాయించవలసి వచ్చింది.

"పగిలిపోతే పోయిందిలే, ఏడవకమ్మా—ఉషా" అని దగ్గరకు తీసుకుని కళ్లు తుడిచింది.

కళ్లజోడు పగిలిపోయినందుకు కృష్ణారావు దంపతులు లోలోపల చాల సంతోషించారు.

కృష్ణారావు మర్రోజు ఆఫీసుకు సెలవు పెట్టాడు. ఎందుకో ఎవరికీ తెలియదు.

కొంతసేపటికి ఆటోరిక్షా వాకిట్లో వచ్చి ఆగింది.

కృష్ణారావు "అమ్మా, వచ్చి రిక్షాలో కూర్చో. కంటి డాక్టరు దగ్గరకు వెళ్లి మంచి కళ్లజోడు తీసుకుందువుగాని" అని తొందర పెట్టాడు.

"నన్నెందుకు తిప్పలు పెడతావురా ! ఆ పగిలిన కళ్లజోడు తీసికెళ్లి, ఆ కంటిడాక్టరెవరో ఆయనకు చూపించి అలాంటిదే యింకోటి పట్టుకు రాకూడదూ !" అని విసుగ్గా అన్నది.

కృష్ణారావు వచ్చి, నవ్వును తెలీనీకుండా—'అలా వీలులేదు. నీకు తెలీదు. వెళ్లి రిక్షాలో కూచో" అని గట్టిగా అన్నాడు.

"సరే, నామాట నువ్వు విననప్పుడు, నీమాట నేనన్నా వినకపోతే ఎలాగూ మరి" అని అంటూ పగిలిన కళ్లజోడుకు కృతజ్ఞతగా చెమ్మగిల్లిన కళ్లతో రిక్షాలో కూచుంది లక్ష్మీకాంతమ్మగారు.

ఇంతలో ఎక్కడనుంచో పరుగెత్తుకుంటూ వచ్చి ఉష నాయనమ్మ ఒడిలో కూచుంది.

కృష్ణారావు కలకల్లాడుతున్న ముఖంతో మార్పు